## బాధిత కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ



రేణుకమ్మ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

పెద్దమందడి, జూన్ 21 : మండలంలోని గట్లఖానాపూర్ గ్రామానికి చెందిన రేణుకమ్మ ఇటీవల హత్య గురై మృతిచెందింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి శనివారం గ్రామానికి చేరుకొని రేణుకమ్మ భర్త లక్ష్మయ్య, కూతుర్లు, కుమారులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం ఆర్థిక సాయం చేసి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చి ప్రభుత్వ పరంగా రావాల్సిన పక్కా గృహం, నష్టపరి హారం ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ధైర్యం కోల్పోకుండా పిల్లలను చదివించాలని తన సహకారం ఉంటుందని రేణుకమ్మ భర్తకు సూచించారు. ఆయనతో పాటు బీఆర్‌ఎస్ నాయకులు వెంకటేశ్, కోమటి శ్రీను, హన్మంతు, శివరాములు, వడ్ల గోవిందు, చిన్న కృష్ణ, ఆశోక్ , గ్రామస్తులు ఉన్నారు.

## జోగులాంబ సన్నిధిలో ఎమ్మెల్యే విజయుడు



అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్,జూన్ 21: ఏకాదశి ప్రత్యేక రోజును పురస్కరించుకుని పట్టణంలోని జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు దర్శించుకున్నారు. వారికి ఆలయాధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఉభయ ఆలయాల్లో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు హరినా థ్‌రెడ్డి, అగస్త్యరెడ్డి, శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

## యోగాను జీవన శైలిలో భాగం చేసుకోవాలి



అధికారులు, విద్యార్థులతో కలిసి యోగా సాధన చేస్తున్న కలెక్టర్

- **కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి టౌన్, జూన్ 21 : మారుతున్న జీవన శైలి, పని ఒత్తిడి వల్ల అనేక అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని వాటిని దూరం చేయడానికి యోగాపు మన జీవన శైలిలో భాగం చేసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శనివారం ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో కలెక్టర్, అధికారులు , విద్యార్థులు పాల్గొని యోగా సాధన చేశారు. జిల్లా యోగా ప్రధాన కార్యదర్శి సుగుణ యోగాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యాంత్రిక జీవితంలో పనిచేస్తూ అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తడానికి అవకాశాలు ఉంటాయని, వాటిని అధిగమించి సంపూర్ణ ఆరోగ్యంతో జీవించడానికి ప్రతి రోజూ యోగా చేయాలని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీనివాసులు, యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, యోగా కార్యదర్శి సుగుణ, ఆయుష్ విభాగం డాక్టర్ మంజుశ్రీ, డాక్టర్ ఓమర్ అలీ, డాక్టర్ జ్యోతి, జిల్లా అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగాతోనే ఆరోగ్యకర సమాజం నిర్మాణం



గద్వాల కలెక్టరేట్ వద్ద యోగా సాధన చేస్తున్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

- **అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ**

గద్వాల, జూన్ 21: ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించడంలో యోగా ఎంతో తోడ్పాటునిస్తుందని, నిత్య జీవితంలో ప్రతిఒక్క రూ యోగాను భాగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ తెలిపారు. ప్ర పంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని స్మృతి వనంలో నిర్వహించిన 11వ అంతర్జాతీ య యోగా దినోత్సవంలో అదనపు కలెక్టర్ పాల్గొని యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజూ కనీసం 30నిమిషాలు యోగా చేసేందుకు సమయాన్ని కేటాయించాలన్నారు. అనంతరం కలెక్టరేట్‌లో యోగా దినోత్సవం సందర్భంగా కార్యాలయ సిబ్బందితో కలిసి యోగా చేశారు. కార్యక్రమంలో ఏవో భూపాల్‌రెడ్డి, అధికారులు రమేశ్‌బాబు, రామలింగేశ్వర్‌గౌడ్, సక్రియానాయక్, డాక్టర్ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



వనపర్తి కోర్టు ఆవరణంలో యోగాసనాలు వేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయమూర్తులు, న్యాయవాదులు



జోగులాంబ గద్వాల జిల్లా కోర్టు ఆవరణలో యోగాసనాలు వేస్తున్న న్యాయమూర్తులు, న్యాయవాదులు, సిబ్బంది



ఎర్రవల్లి చౌరస్తా వద్ద పదో పటాలంలో యోగాడేను నిర్వహిస్తున్న కమాండెంట్ , పటాలం సిబ్బంది

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

- **ఘనంగా యోగా దినోత్సవం**
- **ఆవశ్యకతను వివరించిన శిక్షకులు**
- **ఆసనాలు వేసిన విద్యార్థులు, అధికారులు, ప్రజాప్రతినిధులు**

గద్వాలటౌన్/గద్వాల అర్బన్/గద్వాల రూరల్/అలంపూర్/అలంపూర్ చౌరస్తా/మల్దకల్/ధరూరు/ఇటిక్యాల/గట్టు/వడ్డేపల్లి/అయిజ/అయిజ రూరల్/వనపర్తి టౌన్/పెబ్బేరు/పాన్‌గల్/గోపాల్‌పేట/ఖిల్లాఘణపురం/కొత్తకోట/పెద్దమందడి/రేవల్లి, జూన్ 21 : యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని పలువురు పేర్కొన్నారు. శనివారం ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాలోని ఆయా మండలాలు, వివిధ గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్‌పై డిగ్రీ, జూనియర్ కళాశాలలు, పాఠశాలల ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా శిక్షకులు ఆసనాల ప్రాముఖ్యత, రోజు ఆసనాలు వేయడం వల్ల కలిగే లాభాలను వివరించారు. జోగులాంబ గద్వాల కలెక్టర్ సంతోష్ ఎమ్మెల్యే బండ్లతో కలిసి ధరూర్‌లో విద్యార్థులతో కలిసి యోగాసనాలు వేశారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి జిల్లా కేంద్రంలో ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలు వేశారు. ధరూర్ మండలంలోని పారుచర్లలో సోమేశ్వర చెరువుకట్టపై అదనపు కలెక్టర్ నర్సింగరావు యోగాసనాలు వేశారు. అలాగే అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ స్మృతివనంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలు వేశా రు. అలంపూర్ లోని మాంటిస్సోరి పాఠశాలలో విద్యార్థులు యోగాసనాలు వేశారు. అలాగే అలంపూర్ జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో జడ్జి, న్యాయవాదులు, సిబ్బంది యోగాసనాలు వేశారు. యోగాతో శారీరక, మానసిక ఒత్తిడి దూరమవ్వడమే గాకుండా మనసుకు ప్రశాంతత చేకూరుతుందని పదో పటాలం కమాడెంట్ జయరాజ్ పేర్కొన్నారు. పదో పటాలంలో కమాడెంట్ ఆధ్వర్యంలో సిబ్బంది యోగాసనాలు వేశారు. శాంతినగర్‌లోని సరస్వతీ పాఠశాలలో 700మంది విద్యార్థులతో యోగా నిర్వహించారు. కొత్తకోట పట్టణంలోని శివ గార్డెన్‌లో స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో 300 మంది వాకర్స్ అసోసియేషన్ సభ్యులు యోగా సాధన చేశారు. యోగాను మన జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని పాలమూరు పీజీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్, ఆరోగ్య భారతి వనపర్తి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్ సునీతతో పాటు న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది యోగసనాలు వేశారు. అలాగే జిల్లా న్యాయ సేవా ధికార సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు పారా లీగల్ వలంటీర్లు వివిధ గ్రామాల పాఠశాలల్లోని విద్యార్థులతో కలిసి యోగ సాధన చేశారు. ఆరోగ్యమే మహాభాగ్యమని అందుకు యోగా ఎంతగానో దోహపడుతుందని జోగులాంబ గద్వాల జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ఎన్.ప్రేమలత పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు.



శాంతినగర్‌లో యోగా డే ఇంగ్లిష్ అక్షరమాల రూపంలో కూర్చున్న విద్యార్థులు



పారుచర్లలో సోమేశ్వర చెరువుగట్టుపై యోగా చేస్తున్న అదనపు కలెక్టర్ నర్సింగరావు



వనపర్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థినులు



గద్వాల ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన యోగాలో పాల్గొన్న ఎమ్మెల్యే బండ్ల



అయిజ : ఉత్తనూర్‌లో యోగా చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

# ఆయిల్ పాం సాగుతో అధిక లాభాలు

- **జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అక్బర్**
- **పంటల సాగులో మెళకువలు పాటించాలి**
- **జిల్లా వ్యవసాయాధికారి సక్రియానాయక్**
- **మేడికొండలో మెగా ఆయిల్ పాం**

అయిజ, జూన్ 21 : ఆయిల్ పాం సాగుతో రైతులు అధిక లాభాలు ఆర్జించేందుకు అవకాశం ఉంటుందని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎంఏ అక్బర్ అన్నారు. శనివారం మండలంలోని మేడికొండ గ్రామంలో మెగా ఆయిల్ పాం కార్యక్రమంలో భాగంగా రైతు చాంద్‌భాషా పొలంలో ఆయిల్ పాం మొక్కలను జిల్లా వ్యవసాయాధికారి సక్రియానాయక్‌తో కలిసి నాటారు. గత ఐదేళ్లుగా జిల్లాలోని రైతులు ఆయిల్ పాం తోటల పెంపకంపై దృష్టి కేంద్రీకరించారని, రైతుల అవసరాలకు అనుగుణంగా ఉద్యానవన శాఖ పక్షాన సూచనలు, సలహాలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఆయిల్ పాం తోటలు పెంచుతున్న రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తుందన్నారు. మొక్కలు, ఎరువులు రాయితీతో అందిస్తూ తోటల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ పాం తోటలు పెంచుతున్న రైతులకు టన్నుకు రూ. 20వేలకు పైగా ధర వస్తుందని వివరించారు. జిల్లాలోని ఎంత మంది రైతులు ఆయిల్ పాం తోటల పెంపకానికి ముందుకు వస్తే సహకారం అందిస్తామని వివరించారు. పంటల సాగులో రైతులు మెలుకువలు పాటించాలని డీఏవో సక్రియానాయక్ సూచించారు. ఎరువులు, రసాయనిక ఎరువులను మోతాదుకు మించి ఉపయోగించరాదన్నారు. కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారులు మహేశ్, రాజశేఖర్, టీజీ ఆయిల్‌ఫెడ్ అధికారి యుగంధర్, రైతులు పాల్గొన్నారు.




మేడికొండలో ఆయిల్ పాం మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అక్బర్, పక్కనే డీఏవో సక్రియానాయక్

## మార్కెట్ కమిటీని ఏర్పాటు చేయాలి

అయిజ, జూన్ 21 : అయిజ పట్టణంలోని సబ్ మార్కెట్‌ను మార్కెట్ యార్డుగా గుర్తించి నూతన పాలక మండలి కమిటీని నియమించాలని వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ చైర్మన్ కోదండరెడ్డిని అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంప త్‌కుమార్ కోరారు. శనివారం హైదరాబా ద్‌లోని ఆయన చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అయిజ పట్టణం దినదినాభివృద్ధి చెందుతుండడంతోపాటు వ్యవసాయ పరంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అలాగే జిల్లాలో నకిలీ విత్తనాలను అరికట్టేందుకు శాఖ పరంగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ శ్రీనివాసులు, వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మద్దిలేటి, యువరాజు పాల్గొన్నారు.

## 23న గాంధీభవన్ ముట్టడి

వడ్డేపల్లి, జూన్ 21: ఈనెల 23వ తేదీన గాంధీభవన్ ముట్టడి ఉంటుందని యాదవ హక్కుల పోరాట జాతీయ కార్యదర్శి అమర్ యాదవ్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ యాదవులకు మోసం చేసిందని, యాదవులకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని, స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కేటాయించాలని కోరారు. గొల్ల, కురువ, యాదవులు అధిక సంఖ్యలో గాంధీభవన్ ముట్టడికి తరలిరావాలని పిలుపునిచ్చారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

వడ్డేపల్లి, జూన్ 21: మున్సిపాలిటీ కేంద్ర మైన శాంతినగర్‌లోని పెద్ద మసీదులో దార్మిక విద్యను అభ్యసిస్తున్న 40మంది విద్యార్థులకు శాంతినగర్ సేవా సమితి సభ్యుడు షేక్‌అస్లాం షరీఫ్ తన తల్లి షేక్ ముంతాజ్‌బాను జ్ఞాపకార్థం విద్యార్థులకు చేతిరాతపుస్తకాలు, పెన్నులు శనివారం పంపిణీ చేశారు. అతని సేవా నిరతిని పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో రజాక్ మౌలానా పాల్గొన్నా రు.

## ఆవులు తరలిస్తున్న వారిపై కేసు

వడ్డేపల్లి, జూన్ 21: పెబ్బేరు సంత నుంచి అయిజకు వాహనంలో ఆవులను అక్రమంగా తరలిస్తున్న వారిని శాంతి నగర్ పోలీసులు శనివారం శాంతినగర్‌లో పట్టుకొని కేసులు నమోదు చేశారు. ఆవు తరలిస్తున్న వాహనాన్ని స్టేషన్‌కు తరలించామని ఎస్సై నాగ శేఖర్ రెడ్డి అన్నారు.

## మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేయాలి

పాన్‌గల్, జూన్ 21 : క్షేత్రస్థాయిలో మహిళా సం ఘాల బలోపేతానికి కృషి చేయాలని జిల్లా గ్రామీణా భివృద్ధి అధికారి భాషానాయక్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో సంఘాల సభ్యులచే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హత కలిగిన మహిళలకు బ్యాంకుల ద్వారా రుణాలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులుగా సురేఖ, ప్రధాన కార్యదర్శి కొంకల జయమ్మ, కోశా ధికారి మల్లీశ్వరీ, ఉపాధ్యక్షులుగా మమత, సహాయకార్యదర్శి స్వప్నలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఏపీఎంలు వెంక టేశ్ యాదవ్, చైతన్య, సీసీలు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించాలి

అయిజ, జూన్ 21 : ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎంఈవో రాములు హెచ్‌ఎంలను ఆదేశించారు. శనివారం పట్టణంలోని శ్రీకృష్ణవేణి ఉన్నత పాఠశాలను ఎంఈవో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మధుసూదన్‌రెడ్డితో పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. నోట్ పుస్తకాలు, పాఠశాల యూని ఫామ్‌లు పాఠశాల ప్రాంగణంలో విక్రయించరాదని సూచించారు. సెలవు రోజుల్లో పాఠశాలలు నడిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ ఉదయ్‌కిరణ్ ఉన్నారు.

## పుస్తకాలు, బ్యాగుల పంపిణీ

అలంపూర్, జూన్ 21 : మండలంలోని సుల్తానాపురం, ర్యాలంపాడు, జిల్లేలపాడు గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సుల్తానాపురం గ్రామానికి చెందిన వెంకటస్వామి వారి తల్లి రోషమ్మ జ్ఞాపకార్థం విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, బ్యాగులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో అశోక్ కుమార్, ఎంపీడీవో పద్మావతి, నాయకులు శ్రీనివాసులు, జగ దీశ్‌నాయుడు, గ్రామ కార్యదర్శి భరత్ కుమార్, హెచ్‌ఎంలు శ్రీనివాసులు, రమేశ్, ఎస్ఐఏ సబ్‌ఇన్‌స్పెక్టర్ సుభాష్, హరిక, రాముడు, వినయ్, రాజ్‌కుమార్, మధుసూదన్ పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్య

వడ్డేపల్లి, జూన్ 21: వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలో జూలేకల్ గ్రామంలో శనివారం చోటు చేసుకున్నది. బాధితుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన రాఘవేంద్ర భార్య లక్ష్మీదేవి(22)తన ఇంట్లో ఉరేసుకోని ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన ఇంటి చుట్టు పక్కవాళ్లు 108కు ఫోన్ చేసి చికిత్స నిమిత్తం కర్నూల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు మగపిల్లలు ఉన్నారు. దీనిపై పోలీసులను వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

## బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలి

మానవపాడు, జూన్ 21 : 18ఏండ్ల లోపు బాలికలకు వివాహం చేయకూడదని ప్రజలకు అవగాహన కల్పించాలని డీడబ్ల్యూవో సునంద అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మానవపాడు ప్రాజెక్టు పరిధిలోని 7 మండలాల అంగన్‌వాడీ టీచర్లకు సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహలు చేయడం చట్టరీత్యా నేరమని ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. బాల్యవివాహాలను ముందస్తుగా గుర్తించి ఉన్న తాటికారులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో సీడీపీవో సు జాత, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

# పిల్లలకు వ్యాక్సిన్ వేయించాలి



చిన్నారికి వ్యాక్సిన్ వేస్తున్న ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో

గద్వాలటౌన్, జూన్ 21: వ్యాక్సిన్ వేయించడం వల్ల చిన్న పిల్లలకు అతిసార, డయేరియా వంటి వ్యాధులు రాకుండా నివారిస్తుందని అందుకని పిల్లలకు తప్పక వ్యాక్సిన్ వేయించాలని ఇన్‌చార్జి డీఎం హెచ్‌వో సిద్ధప్ప సూచించారు. జిల్లా కేంద్రంలోని ఎంసీఏ సెంటర్‌లో శనివారం వాక్సినేషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటాసిల్ వ్యాక్సిన్‌ను ఆరు వారాల శిశువుకు ఓపీవీ, పెంటావాలెంట్ మొదటి డోస్‌తో ఇవ్వాలని చెప్పారు. రెండో డోస్ 10 వారాలకు, మూడో డోసు 14వారాల వయస్సు ఉన్న పిల్లలకు నోటీ ద్వారా ఇవ్వాలని సూచించారు. వ్యాక్సిన్‌పై తల్లిదండ్రులకు పూర్తి అవగాహన కల్పించి వారి పిల్లలకు సకాలంలో వ్యాక్సిన్ వేయించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూ నైజేషన్ ప్రోగ్రాం అధికారి రిజ్వానా తన్వీర్, జిల్లా ప్రోగ్రాం అధికారి సంధ్యా కిణ్మయి, డాక్టర్ రాజు, డాక్టర్ మాధుర్య, డీపీహె చ్‌ఎన్‌వో వరలక్ష్మి, డీఈఎల్‌ఎం నరేంద్రబాబు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

మల్దకల్, జూన్ 21 : ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలంటూ డిమాండ్ చేస్తూ సీపీఐ మండల కార్యదర్శి ఎల్కూర్ రంగన్న, ఏఐఎ స్‌ఫ్ విద్యార్థి సంఘం నాయకులు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఎల్కూర్ గ్రామం నుంచి జిల్లా కేంద్రానికి 25 కిలో మీటర్ల దూరం పాదయాత్ర చేపట్టారు. ఈసందర్భంగా రంగన్న, ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని కొ న్ని పాఠశాలలలో తరగతి గదులు లేవని చెట్ల కిందనే కూర్చొని చదువుకుంటున్నారన్నారు. అలాగే మంచి నీటి సౌకర్యం, ముఖ్యంగా మరుగు దొడ్ల సమస్యలు ఉన్నాయన్నారు. వీటిని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఎల్కూర్ నుంచి మల్దకల్ మండల కేంద్రానికి వరకు 7 కిలోమీటర్ల దూరం ప్రయాణించి ఎంఈవో సురేశ్‌ను కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఎంఈవో ఈ విషయం డీఈవో, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా కేంద్రానికి పాదయాత్రను కొనసాగించారు.

# జయశంకర్ సార్ ఆశయాలను కొనసాగిద్దాం

మదనాపురం, జూన్ 21 : తెలంగాణ రాష్ట్ర సాధనకు తుది వరకు పోరాడిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు ఆవుల బాలకృష్ణ అన్నారు. శనివారం ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఆశోక్ యాదవ్, మార్కెట్ మాజీ డైరెక్టర్ వెంకటేశ్ యాదవ్, నాయకులు శ్రీనివాసులు, వెంకటేశ్ నాయుడు, నర్సింహగౌడ్, కృష్ణయ్య నాయుడు తదితరులు ఉన్నారు.

### ఆశయాలను నెరవేర్చడమే నిజమైన నివాళి

అయిజ, జూన్ 21 : జయశంకర్ సార్ ఆశయాలను నెరవేర్చడమే ఆయనకు మనమిచ్చే నిజ మైన నివాళి అని అఖిల పక్ష కమిటీ నాయకులు అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మార్పీ భవన సముదాయంలో జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ నాయకులు నాగర్‌దొడ్డి, వెంకట్రాములు, విజయ్‌భాస్కర్‌రెడ్డి, ఆంజనేయులు, కుర్వ పల్లయ్య, రెడ్‌క్రాస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ తాహేర్, ప్రభాకర్, అ శ్వ మారెప్ప, వినోద్, మహేశ్, కిరణ్, భీంసేన్‌రావు పాల్గొన్నారు.



అయిజ : జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అఖిలపక్ష కమిటీ నాయకులు



కొత్తకోటలో జయశంకర్ సార్‌కు నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

### ఘన నివాళి

వనపర్తి టౌన్, జూన్ 21: జయశంకర్ సార్ వర్ధంతి, ప్రజాకవి గూడ అంజయ్య వర్ధంతి సందర్భంగా శనివారం మహ నీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని పాలి టెక్నిక్ కళాశాల ఆవరణలో వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజా వాగ్గేయకారుడు రాజారాంప్రకాశ్ మహ నీయుల స్ఫూర్తి వేదిక నేతలు బూరోజు గిరిరా జాచారి, చిలుక రవి, మండ్ల దేవన్ననాయుడు, బాలేమి యా, కురుమయ్య, బండలయ్య, వెంకటస్వామి, బీచుపల్లి, పరమేశ్వరచారి, గంగాధర్‌చారి, రంగన్న పాల్గొన్నారు.



మదనాపురంలో జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బీఆర్‌ఎస్ నాయకులు

### మహనీయుడు జయశంకర్ సార్

గద్వాల, జూన్ 21: పుట్టుక నీది చావు నీది నడుమ జీవితమంతా తెలంగాణది ఈ నినాదాన్ని నమ్మి, ఆచరించి తెలంగాణ కోసం జీవి తాన్నే త్యాగం చేసిన మహ నీయుడు ప్రొఫెసర్ జయశంకర్‌సార్ అని గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి చెప్పారు. జిల్లాకేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో శనివారం జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు.

### కొత్తకోట పట్టణంలో..

కొత్తకోట, జూన్ 21 : కొత్తకోట పట్టణ చౌరస్తాలో ఆచార్య జయశంకర్ వర్ధంతిని బీఆర్‌ఎస్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు శ్రీనివాసుజీ, మాజీ కౌన్సిలర్ రాములు యాదవ్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**BUILDING CONSTRUCTION**

★ Mahabubnagar పాత జిల్లాలో ఇండివిజువల్ ఇల్లు, హాస్పిటల్ బిల్డింగ్, కమర్షియల్ బిల్డింగ్ కట్టుకోవాలనుకునే వారికి మేము పూర్తిగా 100% క్వాలిటీతో మీ కలలను సాకారపరుస్తు అద్భుతంగా నిర్మించి ఇవ్వగలం. **Brick & Bond Home Constructions. Contact Cell Nos : 7013510429, 9160069191.**

NT-MBNR

**FLAT FOR SALE**

★ Mahabubnagar టౌన్లో కొత్తగా నిర్మించిన అపార్ట్‌మెంట్‌లో 2BHK మరియు 3BHK Flats అమ్మకానికి కలవు. Ready to occupy, 90% హౌసింగ్ లోన్ ఫెసిలిటి, False Celling, లిఫ్ట్, జనరేటర్ మరియు 24 గంటలు CC కెమరా సౌకర్యం కలదు. SS Constructions. **Contact Cell Nos : 7013510429, 9441382770.**

NT-MBNR

**CHANGE OF NAME**

★ I, **Vishwanath Swathi,** date of birth 16-4-1977, R/o H.No: 7-1-77/10/1, New Prem Nagar, Mahabubnagar Town and Dist. T.S., hereby state my name changed from **SWATHI** (old name) to **VISHWANATH SWATHI** (new name).

NT-MBNR

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748